ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -218 పేజీలు - 08 వెల - 04/-

శనివారం 7 జూన్ 2025



# తగ్గనున్న రుణభారం

- ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు
- ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్
- నూతన రెపో రేటు 5.5 శాతంగా నిర్ణయం
- ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన కమిటీ భేటీ
- భారత్ వృద్ధి కొనసాగుతుందని ధీమా
- ద్రవ్య విధాన కమిటీలో ఏకగ్రీవంగా ఆమోదం

2లో.

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

**ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు**

**-త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం**

**ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు**



అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ– విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు.

మిగతాది 2లో...



# ప్రతీ ఏటా డీఎస్సీ

- ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డిఎస్సీ చేపట్టాం: మంత్రి నారా లోకేశ్
- చరిత్రలో తొలిసారి 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ
- ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నూరు శాతం
- అక్షరాస్యతే లక్ష్యంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం
- నైపుణ్యం యాప్ ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగావకాశాలు
- విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకాల వేగవంతం
- త్వరలో 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు చర్యలు

2లో

# బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన**

- అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులకు లేఖలు రాశామని వెల్లడి
- బనకచర్లను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు
- కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శలు



హైదరాబాద్, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు.కేమిగతాది

# పీఎస్ఆర్, మధులకు బెయిల్‌పై 9న నిర్ణయం

- పిటిషన్లపై హైకోర్టులో ముగిసిన వాదనలు
- గ్రూప్-1 కేసులో దర్యాప్తు కొనసాగుతోంది
- బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేస్తారు
- ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ వాదనలు
- దర్యాప్తునకు సహకరిస్తారు.. బెయిలివ్వండి
- పిటిషనర్ల తరపున న్యాయవాదుల విజ్ఞప్తి





2లో

# నెలకు రెండుసార్లు కేబినెట్ సమావేశాలు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ
- విధాన నిర్ణయాల్లో జాప్యం నివారించేందుకే ఈ చర్యలు



2లో



# ఐక్యతకు, సంకల్పానికి ప్రతీక..!

మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు.

**ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన మోదీ**



- చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- ఆపరేషన్ సింధూర్ అనంతరం జమ్మూకశ్మీర్ మోదీ తొలి పర్యటన
- అంజి వంతెన, రెండు వందేభారత్ రైళ్లను కూడా ప్రారంభించనున్న ప్రధాని

2లో

# ఎనిమిది జిల్లాలతో విశాఖ రీజియన్



- ఏపీ సీఎం చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం భేటీ
- 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా ప్రణాళిక
- విశాఖను మరో ముంబై నగరంగా అభివృద్ధి చేయాలని సీఎం సంకల్పం
- మూలపేట-కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధికి చర్యలు
- ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాల భూమి గుర్తించాలని అధికారులకు ఆదేశం

అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతాన్ని ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. శుక్రవారం నాడు సచివాలయంలో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలకమైన అంశాలపై కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనమిగతాది 2లో...

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు– ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు– చేశామన్నారు.మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు– సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు–.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు– ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా – గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ – వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు– కేటాయిస్తున్నట్లు– ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్ధ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి–టె–న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి– ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ఎ÷–లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని

శ్రీనగర్ **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు అనుసంధానం ఇన్నాళ్లకు వాస్తవ రూపం దాల్చిందని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా ప్రపంచంలో ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇన్నాళ్లకు కాశ్మీర్ ప్రజల కల నెరవేరిందని.. ఇది ఐక్యత, సంకల్పానికి చిహ్నంగా ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టు పూర్తి కావడం పట్ల ప్రశంసలు కురిపించారు, ఇది భారతదేశ మౌలిక సదుపాయాల ప్రయాణంలో ఒక మైలురాయిగా కొనియాడారు. నేటి కార్యక్రమం భారతదేశ ఐక్యత మరియు సంకల్ప శక్తికి ఒక గొప్ప వేడుక అని మోదీ ప్రకటించారు. మాతా వైష్ణో దేవి ఆశీస్సులతో కాశ్మీర్ ఇప్పుడు భారతదేశపు విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించామని తెలిపారు.

ఇక ఇదే పర్యటనలో . శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుందన్నారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుందని పేర్కొన్నారు. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంత్రి యాత్రికులు ఇక సులభంగా దర్శించుకోవచ్చన్నారు మోదీ.

మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ అద్భుతమైన నిర్మాణంతో కశ్మీర్ లోయ దేశంలోని మిగిలిన ప్రాంతాలతో రైలు మార్గం ద్వారా అనుసంధానమైంది. ఇది ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్టులో అత్యంత కీలకమైన భాగం. ఈ ఉదయం ఉధంపూర్‌లోని వైమానిక దళ కేంద్రానికి చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి చీనాబ్ వంతెన నిర్మించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఏప్రిల్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సరిహద్దు దాటి చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' తర్వాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.చీనాబ్ నదిపై నిర్మించిన ఈ వంతెన ఇంజనీరింగ్ అద్భుతంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ వంతెన ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ ఆధారిత (కేబుల్–స్టేయిడ్) రైల్వే వంతెన అయిన అంజి వంతెనను కూడా ప్రారంభించనున్నారు. ఇది కూడా ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది.

అంతేకాకుండా, శ్రీ మాతా వైష్ణో దేవి కాట్రా, శ్రీనగర్ మధ్య రెండు కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైళ్ల రాకతో, మొత్తం 272 కిలోమీటర్ల పొడవైన ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్ట్ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తుంది. ఈ పరిణామాలు జమ్మూకశ్మీర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయని, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని భావిస్తున్నారు. కాశ్మీర్ లోయకు అన్ని కాలాల్లోనూ నిరంతర రవాణా సౌకర్యం కల్పించాలనే దశాబ్దాల కల ఈ ప్రాజెక్టులతో సాకారమవుతోంది.

# తగ్గనున్న రుణభారం



- ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు

**ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్**

అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

దేశ ప్రజలకు, ముఖ్యంగా రుణ గ్రహీతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) గుడ్ న్యూస్ చెప్పింది. కీలకమైన రెపో రేటును గణనీయంగా తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కొత్త రేటు 5.5 శాతానికి చేరింది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది.

**ఏకగ్రీవ నిర్ణయంతో ఆమోదం**

ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

**గృహ కొనుగోలుదారులకు ప్రయోజనం**

ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు.

**ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్**

ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. అయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

"భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎనిమిది జిల్లాలతో
# విశాఖ రీజియన్



(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన అజెండాగా ఈ భేటీ సాగింది.ఈ సందర్భంగా, 8 జిల్లాలను కలుపుతూ విశాఖపట్నం కేంద్రంగా ఒక ప్రత్యేక ఆర్థిక రీజియన్‌ను (విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్) ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాంతాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, 2032 సంవత్సరం నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 120 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు.విశాఖపట్నం నగరాన్ని దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో అభివృద్ధి చేసేందుకు ఒక సమగ్ర ప్రణాళికను అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, వివిధ ప్రాజెక్టుల నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాల భూమిని గుర్తించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనితో పాటు, మూలపేట నుంచి కాకినాడ వరకు సముద్ర తీరం వెంబడి రహదారిని (బీచ్ కారిడార్) అభివృద్ధి చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా పర్యాటకాభివృద్ధికి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు దోహదపడుతుందని సీఎం వివరించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తాయని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

**విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గతంలో చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శమని అన్నారు. "1998లోనే దేశంలో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. 2014లో పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత ఇచ్చాం, అదే ఇప్పుడు అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో, దానిని విద్యుత్ రంగంలో వినియోగించుకుని అద్భుతాలు సాధించాం," అని ఆయన అన్నారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా, వినియోగదారులుగా మారేలా నూతన విధానాలను అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యుత్ సరఫరా నష్టాలుండవని ముఖ్యమంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

సౌర, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకు అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలు నెరవేర్చడంలో నీతి ఆయోగ్ సహకారం కూడా అవసరమని ఆయన కోరారు.

# పీఎస్ఆర్, మధులకు బెయిల్‌పై 9న నిర్ణయం

అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో అక్రమాల కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎసఆర్ ఆంజనేయులు, మధుసూదన్ బెయిల్ పిటిషన్లపై శుక్రవారం హైకోర్టులో ఇరువైపుల వాదనలు ముగిశాయి. ఆ పిటిషన్లపై సోమవారం నిర్ణయం వెల్లడిస్తానని న్యాయస్థానం ప్రకటించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కేసులో పీఎసఆర్(ఏ1), మధుసూదన్(ఏ2) ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ట్రయల్ కోర్టు బెయిల్ పిటిషన్లు కొట్టివేయడంతో వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు రాగా పీఎసఆర్ తరఫున న్యాయవాది నగేషరెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే గ్రూప్–1 జవాబు పత్రాల మాన్యువల్ మూల్యాంకనం చేపట్టారన్నారు. క్యామ్‌సైన్‌కు చెల్లింపులన్నీ పారదర్శకంగా జరిగాయన్నారు. పిటిషనర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటారని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. క్యామ్‌సైన్ మధుసూదన్ తరఫున న్యాయవాది ఉమేశ్ చంద్ర వాదనలు వినిపిస్తూ.. ఏపీపీఎస్సీ అప్పగించిన బాధ్యతను కాంట్రాక్టర్ హోదాలో పిటిషనర్ నిర్వర్తించారు తప్ప నిధులు దుర్వినియోగంతో సంబంధం లేదన్నారు. పోలీసులు నమోదు చేసిన ఐపీసీ సెక్షన్ 409 పిటిషనర్‌కు వర్తించదన్నారు. దర్యాప్తునకు సహకరిస్తారని, పిటిషనర్ అనారోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పీపీ సాయి రోహిత్ వాదనలు వినిపిస్తూ.. పోలీసుల దర్యాప్తునకు పీఎసఆర్ సహకరించడం లేదని, దర్యాప్తు అధికారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం లేదని, అధికారులపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మూల్యాంకనం విషయంలో పిటిషనర్లు ఇరువురు కుట్రపూరితంగా వ్యవహరించారని చెప్పారు. దర్యాప్తు కొనసాగుతోందని, బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. బెయిల్ పిటిషన్లను కొట్టివేయాలని కోరారు.

# తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృథా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు."తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

# నెలకు రెండుసార్లు కేబినెట్ సమావేశాలు

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనవసర జాప్యాన్ని నివారించి, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రతి నెల మొదటి మరియు మూడవ శనివారాల్లో కేబినెట్ సమావేశం జరగనుంది. సాధారణంగా కీలకమైన అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు కేబినెట్ సమావేశాలు జరుగుతుంటాయి. అయితే, ఈ సమావేశాలు మరింత తరచుగా జరగడం వల్ల ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై త్వరితగతిన చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ప్రతీ ఏటా డీఎస్సీ

## ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డిఎస్సీ చేపట్టాం: మంత్రి నారా లోకేశ్

అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**



ఏపీలో డీఎస్సీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సమూల మార్పులకు నాంది పలుకుతూ, రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టడం ఒక చారిత్రక ఘట్టమని రాష్ట్ర అభివర్ణించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, వయోజన విద్య, సమగ్ర శిక్షా విభాగాల ఉన్నతాధికారులతో సుమారు నాలుగు గంటల పాటు సాగిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటనలు చేశారు.ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని అన్నారు. పకడ్బందీగా పరీక్ష ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు తెలుపుతున్నానని వివరించారు. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామని... మొట్టమొదటి సారిగా 4 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని చెప్పారు."రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశానికి ఆదర్శంగా నిలపడమే మా లక్ష్యం" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కూడా పారదర్శకంగా, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహిస్తున్నామని, వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా "అక్షర ఆంధ్ర" కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో చేపట్టనున్నట్లు మంత్రి ప్రకటించారు. "ప్రస్తుతం రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు వారిలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు ఉండటం ఆందోళనకరం. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోనే తొలి మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా నిలవాలి" అని అధికారులకు నిర్దేశించారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు "నైపుణ్యం" యాప్‌ను మరింత పటిష్టం చేయాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులకు సూచించారు. ఉన్నత విద్యలో సంస్కరణల దిశగా, విశ్వవిద్యాలయాలన్నింటికీ ఒకే ఏకీకృత చట్టం తీసుకురానున్నట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, విద్యార్థులు క్యాంపస్ నుంచి బయటకు వచ్చేసరికి ఉద్యోగ నైపుణ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. దీనితో పాటు, రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు చేయూతనివ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, వివిధ విభాగాల డైరెక్టర్లు,

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

శనివారం 7 జూన్ 2025

# జర్నలిస్టుల సంక్షేమానికి బాసటగా కూటమి సర్కార్..!

- బాబు పాలనలో విలేకరి పైన దాడులు ఉండవు
- యూనియన్లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతిఫలాలు అందిస్తాం
- నంద్యాల ప్రెస్ క్లబ్ ఏర్పాటుతో పాటు అన్ని న్యాయమైన ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తాం
- ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) కార్యాలయ ప్రారంభంలో న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ హామీ.

















**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:**
ప్రభుత్వం అందించే పథకాలను,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దరికి చేరుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ సావధానంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఫోర్త్ ఎస్టేట్ (పాత్రికేయ) రంగానికి కూటమి సర్కార్ బాసటగా నిలుస్తుందని న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ అన్నారు. శుక్రవారం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో మంత్రి ప్రారంభించారు.అదేవిధంగా ఐరా రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ సమక్షంలో
రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు.






ఈ సందర్భంగా న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ మాట్లాడుతూ..ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు
జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలిని,జర్నలిస్టుల పిల్లలకు అన్ని కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని,వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా మరియు ఆరోగ్య భీమాకు సంబంధించిన చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, 50 సంవత్సరాలు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,
అక్రిడేషన్ కమిటీలో ప్రతి యూనియన్ సభ్యులకు స్థానం కల్పించాలని, చిన్న-పెద్ద తారతమ్యం లేకుండా పత్రికలకు మరియు టివి ఛానల్స్ కు సమానంగా ప్రభుత్వం అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ సమయం పూర్తి కాగానే ఆలస్యం కాకుండా కొత్త అక్రిడేషన్ ఇచ్చే ఏర్పాటు చెయ్యాలని,జర్నలిస్టులకు ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలను మంజూరు చేసి, ప్రభుత్వమే గృహాలను నిర్మించి ఇవ్వాలని,చిన్న,పెద్ద తేడా లేకుండా అన్ని పత్రికలకు ప్రభుత్వానికి చెందిన యాడ్స్ ఇచ్చి ప్రోత్సహించాలని,గత ప్రభుత్వం పత్రికలు,టివి ఛానల్ (మీడియా)పై విధించిన చట్టాలను ఎత్తివేసి,మీడియాకు స్వేచ్ఛను ఇవ్వాలని,అలాగే జిల్లాలో మీడియాకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేసి,నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది.వీటన్నిటిని తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని,నా వంతుగా మీరు కోరినట్లు ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
జర్నలిస్టులు న్యాయమైన హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు అనేక రకాలుగా లబ్ది చేకూర్చామన్నారు.
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ జారీ అయ్యేలా సమాచార శాఖ మంత్రికి సిఫారసు చేయనున్నామన్నారు. ఐరా కుటుంబ సభ్యులు కోరిన విధంగా 6 హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి,అధికారుల వద్దకు ఈ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం చేయిస్తానన్నారు.

జిల్లాలో ఒక విప్లవానికి నాందిగా ఐరా నిలవాలన్నారు.
కొత్తగా ఏర్పడిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
తెలుగు యువత నాయకులు ఎన్ ఎండి.ఫయాజ్ భాషా మాట్లాడుతూ జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయడానికి ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించిందన్నారు. ప్రభుత్వానికి ప్రధాన వారధిగా ఉన్న జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు. జర్నలిస్టులంతా ఏక తాటి పైకి వచ్చి అన్యాయాన్ని ఎదిరించాలన్నారు. సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పాత్రికేయులకు మంచి రోజులు వస్తాయని అన్నారు.అనంతరం నేషనల్ విద్యా సంస్థల అధినేత ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఐకమత్యంగా ఉండాలన్నారు. జర్నలిస్టుల వెల్ఫేర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ట్రిపుల్ బెడ్ రూమ్,ఉచిత బీమా వంటి సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు.
అంతే కాకుండా అత్యంత ఇబ్బందికర ప్రాంతాలలో కూడా వార్తలు అందిస్తూ ప్రజలను అప్రమత్తం చేసిన జర్నలిస్టు సైనికులకు సలాం తెలిపారు.అనంతరం ఉర్దూ డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ అస్మదుద్దీన్ మాట్లాడుతూ వార్తల ప్రచురణలో పాత్రికేయులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఎలాంటి పరిస్థితిల్లో కూడా వార్తలు అందించడం విశేషం అన్నారు.
నంద్యాల జిల్లాలో ఏర్పడిన నూతన ఐరా మరో అధ్యాయం లిఖించాలన్నారు. ఆదర్శప్రాయంగా వార్తలు అందిస్తూ ప్రజలకు మంచి చేయాలని కోరారు.మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుస్సేని,గోస్పాడు మండల కన్వీనర్ తులసి రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ప్రారంభోత్సవానికి మంత్రి ఫరూఖ్ తో కలిసి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ అని విధాలుగా పాత్రికేయులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సంక్షేమం కోసం పని చేస్తారని,ప్రభుత్వం నుంచి పాత్రికేయుల హక్కులను సాధించడం కోసం ఐరా పని చేయాలని అన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఫరూఖ్ చేతుల మీదుగా 25 మంది సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి అనుభవాలను ఐరా సభ్యులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుబ్బారాయుడు,జయ ప్రకాశ్ గౌరవ సలహాదారులు దేవేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,జిల్లా అధ్యక్షులు లెజెండ్ శీను,జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు, సన్మాన గ్రహీతలు,సీనియర్ పాత్రికేయులు కంభం సతీశ్ కుమార్,కిషోర్,షరీఫ్,రమణ రెడ్డి,పసుపులేటి జనార్ధన్,జాకీర్ హుస్సేన్,నాగ ప్రసాద్,గంగాధర్ రెడ్డి,వెలుగొండారెడ్డి, నాగవర్ధన్ రెడ్డి,చల్లా మధు,ప్రదీప్, మహేష్ బాబు,రాజేష్, విజయానంద్, చింతల పల్లె వాసు,తదితరులు మరియు టీడీపీ నాయకులు మండ్ల గుర్రప్ప,న్యాయవాది బాల స్వామి,జనసేన నాయకులు పిడతల సుధాకర్,సందీప్ పాల్గొన్నారు.

























ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జిల్లాలో అవయవ దానం చేసిన మొదటి మహిళ సుజాత పార్థివ దేహానికి పలువురు ఘన నివాళులు.

## రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని నివాళులర్పించిన జిల్లా అధికారులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:**
రెడ్ క్రాస్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ అవయవ దాత సుజాత పార్థీవదేహానికి నంద్యాల నుండి స్వగ్రామం వరకు పోలీస్ ప్రోటోకాల్ వాహనాలను ఏర్పాటు చేసి పోలీస్ శాఖ తరపున ఘన నివాళులర్పించారు.
స్వచ్ఛందంగా పాల్గొని నివాళులు అర్పించిన అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు.
నంద్యాల మండలంలోని గుంతనాల గ్రామానికి చెందిన బోప్ప నాగేంద్ర గౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తేల్లపూరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుజాత గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నంద్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కు గురయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు నాగేంద్ర గౌడ్, శేషమ్మ, సోదరి, సోదరుడు విజయలక్ష్మి, నాగ సునీల్, రవి తదితరులు సుజాత కోరిక మేరకు అవయవ దానం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపడం జరిగింది.
శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవన్ దాన్ ట్రస్ట్ వారి సూచన మేరకు కిమ్స్ హాస్పిటల్ లో సుజాత దేహం నుండి రెండు కళ్ళు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన 6 మంది జీవితాలలో వెలుగులు నింపారు. పార్థివ దేహము కర్నూలు నుండి నంద్యాల బొమ్మలసత్రము చేరుకున్న వెంటనే పూలవర్షం కురిపించారు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీస్ వాహనాలతో, ప్రోటోకాల్ వాహనాలతో స్వగ్రామము గుంతనాలకు పార్థివదేహాన్ని చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్డిఓ విశ్వనాథ్, జిల్లా డిఎస్పి మంద జావలి ఐపీఎస్, మంత్రి ఫరూక్ కుమారుడు ఎన్ ఎండి ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తాసిల్దారులు ప్రియదర్శిని, శ్రీనివాసులు, మూడో పట్టణ సీఐ కంబగిరి రాముడు, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వరరెడ్డి, మండల నాయకులు సోహెల్, మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా, స్కూల్ సిబ్బంది విద్యార్థులు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.
రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లాలో మొట్టమొదట అవయవదానం చేసిన సుజాత గారికి ఘన నివాళులు అర్పించడానికి జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,మీడియా వారు అద్భుతంగా సహకరించిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.
అవయవదానానికి సహకరించిన సుజాత కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సుజాత సోదరి విజయ మాట్లాడుతూ అవయదానం చేయాలని మా ఆకాంక్షను మా చెల్లి కోరికను రెడ్ క్రాస్ వారు అద్భుతంగా సహకరించి విజయవంతం చేశారని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి.

. -పరిశ్రమలకు వివిధ రాయితీల కింద16 యూనిట్ లకు రూ. 31.85 లక్షలు మంజూరు.

-ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 06:**
జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ 65 దరఖాస్తులు అందగా సింగిల్ డిస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 53 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న 12 దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలోగా తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ విద్యుత్తు, సేల్ టాక్స్ తదితర రైతుల క్రింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగంలోని 16 యూనిట్లకు 31.85 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, రవాణాశాఖ అధికారి ఐశ్వర్య రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయండి.

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 06:**
సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణాల పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీలపై పిఎంశ్రీ స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎఈలు, సెక్టోరల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, ఎస్ఎస్ఎ ఈఈ శ్రీనివాసులు, డిఈ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణ పనులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలల్లో పనులు పూర్తి అయిన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పనులు సంతృప్తికరంగా ఉన్నట్లు ధృవీకరించాలన్నారు. అలాగే పూర్తయిన నిర్మాణాలపై ఇంజనీర్లు నాణ్యతకు సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు సంబంధిత బిల్లులను ఎం బుక్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం ద్వారా నిధులు విడుదలవుతాయని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే టాయిలెట్స్ ముందుగా పూర్తి చేసి వాటికి వాటికి ట్యాప్ కనెక్షన్లు బిగించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ పనులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్స్ లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకలను గ్రిడ్ కు అనుసంధించాల్సిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయనే సంబంధిత వివరాల నివేదికను ఇవ్వాలని ఎపిసిని కలెక్టర్ ఆదేశించారు.

# బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఈద్గా నందు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:**
రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఉదయం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా నంద్యాల భీమవరం రోడ్డులోని ఆల్ ఫురఖాన్ ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి నస్యాం మహమ్మద్ ఫరూక్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈద్ నమాజ్ కోసం పెద్ద సంఖ్యలో ముస్లింలు ఈద్ కు చేరుకొనున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, శుభ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ఈద్గా కమిటీతో పాటు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం శాంతి,త్యాగానికి ప్రతీక. ఈ పర్వదినాన్ని అందరూ సోదరభావంతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి మరియు ఐక్యత వైపు పయనించాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అబ్జర్వర్ పోతురాజు రవికుమార్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:** కడపలో మే నెల 27 , 28 , 29 వ తేదీలలో జరిగిన మహానాడు 2025 భారీ విజయవంతమైన సందర్భంగా అలాగే నంద్యాల నుంచి అశేష జనవాహిని ఆ మహానాడులో పాల్గొన్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ .. అనంతరం నంద్యాల తీర్మానాలను వారు ఇరువురు చర్చించడం జరిగింది. అలాగే నంద్యాల అభివృద్ధిపై అధిష్టానం ఫోకస్ పెట్టిందని అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళుతుందని వారు తెలిపారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ.

## సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత.

## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 06:**



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని ఎస్పీ తెలియచేసినారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి.

## - జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 06:**
నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి సోమశివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ, టాలెంట్ వర్క్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్విస్ వర్క్ లిమిటెడ్, సుజల పైప్, వోడాఫోన్ ఐడియా, ఆల్ డిక్షన్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, శిరిడి సాయి ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్, అరవిందో ఫార్మసీ మొబైల్ ఇండియా కార్స్ చెందిన 10 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బీటెక్ , బి/డి/ఎం ఫార్మసీ మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు పాల్గొనేందుకు అర్హులన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇతర వివారాలకు 7673902328, 9154830286 నెంబర్లకు లేదా %naipunyam.ap.gov.in% సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 7 జూన్ 2025

## పునః మూల్యాంకనంలోఉత్తమ ఫలితాలు సాధించిన బాల అకాడమీ విద్యార్థులు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:** 2025 పదవ తరగతి ఫలితాలలో బాల అకాడమీ విద్యార్థులు100/ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులతో సత్తా చాటారు. ఈ ఫలితాలలో 592/600 మార్కులతో షేక్ అఫియా మొదటి ర్యాంకు, 588/600 మార్కులతో బి.మధు నాని రెండవ ర్యాంకు, 585/600 మార్కులతో నాలుగవ ర్యాంకు సాధించారు. కానీ పదవ తరగతి పునః మూల్యాంకనము ఫలితాలలో బి. మధు నాని నాలుగు మార్కులు సాధించి 592/600 మార్కులతో ప్రధమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఆరఫ్ నాలుగు మార్కులు సాధించి 589/600 మార్కులతో రెండవ ర్యాంక్ సాధించాడు. ఈ విద్యార్థులు కనబరిచిన ప్రతిభతో బాల అకాడమీలో 590 కి పైగా ఇద్దరు విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బాల అకాడమీ ప్రిన్సిపల్ మాధవి లత, కరస్పాండెంట్ ఎం.జీ.వి రవీంద్రనాథ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు,విద్యార్థులతల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు.




**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 06:**
మహానంది దేవస్థానంలో శనివారం నిర్వహించే యోగాంధ్ర ఏర్పాట్లను మండల అధికారులు పరిశీలించారు. శుక్రవారం తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా, మహానందిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల పనులను పరిశీలించి, అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, ఈవో ఆర్డి నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**-తహశీల్దార్ పి.రమాదేవి.**

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 06:**



మహానంది దేవస్థానంలో జూన్ 7వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహానంది తహశీల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న యోగాంధ్రా -2025 కార్యక్రమం మహానంది దేవస్థానం ప్రాంగణంలో శనివారం ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే, అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని తెలిపారు.కావున మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఢిల్లీ సిఎం రేఖా గుప్తాకు బెదరింపులు




న్యూఢిల్లీ, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి** దేశరాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఘజియాబాద్‌లోని పోలీస్ కంట్రోల్ రూమ్ కు అర్ధరాత్రి దుండగుడు ఫోన్ చేసి.. సిఎంను హత్య చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఢిల్లీ సిఎంకు భద్రత కట్టుదిట్టం చేశారు. ఘజియాబాద్ డిప్యూటీ- కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 11:00 గంటల ప్రాంతంలో బెదిరింపు కాల్ వచ్చింది. బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి.. తర్వాత ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. బెదిరింపులకు పాల్పడిన దుండగుడి పట్టు-కునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనుమానితుడిని గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.------------------

# విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పురస్కారాలు.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 06:**
జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులతో అభినందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుండి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీపై పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఏపిసి ప్రేమాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల



మేరకు జూన్ 9వ తేదీన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులతో అభినందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 180 మంది, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో సాధించిన 35 మంది విద్యార్థులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులకు కూడా ఆహ్వానించాలన్నారు. కార్యక్రమ నిర్వహణకు సూచించిన లేఔట్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.అంతకుముందు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులతో జూన్ 9వ తేదీన అభినందించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని ఈ మేరకు ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచించారు. ఇందుకోసం మండల స్థాయిలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని, జిల్లా స్థాయిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్, 20 వేల నగదుతో సత్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక ప్రాంగణంలో డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్, అచీవర్స్ వాల్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలల సేవలు ప్రజలు వినియోగించుకోవాలి.

**-జిల్లా విద్యాశాఖ అధికారి - ఎస్.శామ్యూల్ పాల్.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 06:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ యాజమాన్య విద్యా సంస్థల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల నియామకం, విద్యా సంవత్సరంలో అకడమిక్ పరంగా మానిటరింగ్ ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకొని ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, డీఎస్సీ రిక్రూట్మెంట్ కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, బెల్టులు,షూస్, రుచి కరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మనబడి-,మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రతి తరగతికి ఒక గది, మెరుగైన టాయిలెట్స్ సౌకర్యాలు, త్రాగునీరు మినరల్ వాటర్ సౌకర్యం, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట స్థలాలు అభివృద్ధి చేయడంలో భాగంగా చర్యలు చేపట్టింది. కర్నూలు కార్పొరేషన్ లో ఎస్. ఎ. పి క్యాంప్ లో ఉన్నటువంటి పి.ఎం.శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్నందు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తుంది. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్ ప్రచారం



కొరకై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కొరకు వాల్ పోస్టర్లు, స్టిక్కర్ లు పాంప్లెట్లు నేడు నగరపాలక కమీషనర్ శ్రీయస్. రవీంద్ర బాబు తో మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. శామ్యూల్ పాల్ తో డాక్టర్ పి కిరణ్ కుమార్ తో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగరపాలక కమీషనర్ మాట్లాడుతూ పాఠశాల భౌతిక వసతులకు, విద్యార్థుల సౌకర్యాల కల్పనకు యాజమాన్యం తరపున ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో పేద విద్యార్థుల అభివృద్ధికి విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల నియామకం చేపట్టామని సత్ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీలు సమిష్టిగా కృషిచేసి విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.వెంకటరెడ్డి ,పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ శ్రీ డి. కుమార్ మరియు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సురేష్ కుమార్ , కర్నూలు నగర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.రాముడు తదితరులు పాల్గొన్నారు. పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్స్ , పాంప్లెట్లకు ఆర్థిక సహకారం అందించిన కర్నూలు ఆర్తో సెంటర్ అధినేత డాక్టర్ పి. కిరణ్ కుమార్ కి పాఠశాల పక్షాన అభినందనలు తెలియజేశారు.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం -సబ్సిడీపై విత్తనాల సరఫరా

అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**
ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప



ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

## సమయపాలన ముఖ్యం

అమరావతి, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**
భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికలు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శు



భకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శు భకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపాలన మన ప్రణాళికలో భాగం కావాలి.

# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

## మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం -మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్

రాయ్‌పూర్, **జూన్ 6 ఆంధ్ర ప్రగతి**ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు- రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు



స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

## నిర్ణయం తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

ఇస్లామాబాద్,**గుడివాడ మెయిల్, జూన్ 6:**
ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల



ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్-పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వేపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్-పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్-పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు- ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

## ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ -వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి**
నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా




నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.
వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ- తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కూ ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# నేను పారిపోయాను...దొంగను కాను

## నెటిజన్ల కామెంట్లపై విజయ్మాల్యా స్పందన

లండన్,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి**
బ్యాంకులకు రూ.వేల కోట్లు- ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను భారత్‌ను వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు. భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు- విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆర్‌సిబి విజయంతో మాల్యాచేసిన పోస్ట్‌పై వివాదంచెలరేగింది. ఆయన దొంగ అంటూ వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చి ఎగవేతలను కట్టేయాలని సూచించారు. ఈ క్రమంలో మాల్యా స్పందించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్‌లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసని మాల్యా అన్నారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నట్లు- తెలిపానన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు.

# ఇకనుంచి ఏటా డిఎస్సీ నిర్వహణ : లోకేశ్

అమరావతి,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి** ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇకనుంచిఏటా డిఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. శుక్రవారం నుంచి మొదలైన డిఎస్సీ సందర్భంగా ఆయన మాట్లాడారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీ-చర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లు-గా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు- వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.

# దళిత బాలికపై సామూహిక అత్యాచారం

## గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

పుట్టపర్తి,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి** : మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది.అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు- చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

---------------

# ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

## కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్

## కుటుంబానికి అండగా ఉంటానని హామీ

అమరావతి,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి** ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# అధికారంలో ఉండగా అన్నీ వెన్నుపోట్లే

## ఇప్పుడు వెన్నుపోటు అంటూ రాజకీయాలా

## వైఎస్ జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



నంద్యాల,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి**
వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు... మద్య నిషేధం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అంటూ..వైసీపీ పై ఎమ్మెల్యే భూమా అఖిల ఫైర్ అయ్యారు.. వైసీపీ వెన్నుపోటు దినంతో ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సొంత సోదరికి వెన్నుపోటు పొడిచారు.. సొంత చెల్లిని, తల్లిని బయటికి గెంటేసి జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు.. రైతులకు, రాష్ట్రానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీ నాయకులే.. వైసీపీ వెన్నుపోటు పొడిచిందనే ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు.. రఘురామ కృష్ణంరాజును అత్యంత దారుణంగా కొట్టి హింసించి కనీసం మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కూడా సహకరించలేదు.. అమర్నాథ్ గౌడ్ అనే బాబును అత్యంత దారుణంగా పెట్రోల్ పోసి అంటించి చంపినప్పుడు ఏం చేసింది వైసీపి అని ఆమె ప్రశ్నించారు.
ఏ రోజు అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో జీతం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భూమా అఖిల ఆరోపించారు.. వైసీపీ నేతలు నేరాలకు కూడా కులాలు మతాలు తీసుకొస్తున్నారని... ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా పరామర్శించని జగన్ గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్లారని విమర్శించారు.. వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ గంజాయి పట్టు-కున్న ఒక్క మాట కూడా జగన్ మాట్లాడలేదన్నారు. రెడ్ బుక్కును తలుచుకొని జగన్, వైసీపీ నేతలు భయపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.. తాము ఇంకా బతికున్నాము అని తెలియజేయడానికే వైసీపీ నాయకులు వెన్నుపోటు- దినం ర్యాలీని చేపట్టారా? అని ప్రశ్నించారు.

-------------

# బాల కార్మికులను గుర్తించాలి

## అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి -పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



విజయవాడ,**జూన్ 6 ఆంధ్ర ప్రగతి**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మిీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ- సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు- గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి.హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

# స్పిన్నర్ పీయూశ్ చావ్లా రిటైర్మెంట్



టీమ్ఇండియా సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. తాను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్స్టాలో ప్రకటిస్తూ పోస్ట్ షేర్ చేశాడు. కెరీర్?లో తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాడు.కాగా, 36ఏళ్ల పీయూష్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. భారత్ తరఫున మూడు టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్?లో పీయూశ్ ఆఖరి మ్యాచ్ ఆడి దశాబ్దం దాటింది. 2012 డిసెంబర్?లో ఇంగ్లాండ్?పై లాస్ట్ మ్యాచ్ అడాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 32, టీ20ల్లో 4 వికెట్లు కూల్చాడు.అయితే అంతర్జాతీయ క్రికెట్?లో రాణించలేకపోయినా, ఫ్రాంఛైజీ క్రికెట్‌లో పీయూష్ చావ్లా సత్తా చాటుకున్నాడు. ఐపీఎల్? మాత్రం అదరగొట్టాడు. కోల్?కతా నైట్?రైడర్స్, ముంబయి ఇండియన్స్ జట్ల తరఫున ఆడాడు. కెరీర్?లో 192 మ్యాచ్?ల్లో 192 వికెట్లు పడగొట్టాడు. అలాగే 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో పలు టీమ్‌ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

## యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్



టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్టుల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

......

# ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్ మెంట్ కు బిగ్ షాక్ తగిలింది. జూన్ 4 బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బెంగళూరు పోలీసులు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలేను అరెస్టు చేశారు. నిఖిల్ సోసాలే బెంగళూరు నుండి ముంబైకి బయలుదేరినప్పుడు అరెస్టు జరిగింది. బెంగళూరు విమానాశ్రయంలో ఆయనను అరెస్టు చేశారు.నిఖిల్ తోపాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్‌ఏ ఎంటర్ టైన్ మెంట్ నెట్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్ మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్ను కూడా డీఎన్‌ఏ సంస్థతో కలిసి ఆయనే కోఆర్డినేట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం తెలిసిందే. 50 మందికిపైగా గాయపడ్డారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమని సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. అందర్నీ ఏకకాలంలో అనుమతించడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. కర్నాటక హైకోర్టు కూడా ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ చేపట్టింది. లక్షలాది మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఘటనకు కర్నాటక క్రికెట్ సమాఖ్య, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా అరెస్టులు చోటుచేసుకుంటున్నాయి.

# బుమ్రా ఆడేది 3 టెస్టులే

## టీమిండియా కోచ్ గంభీర్

ముంబై : ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌లో జస్‌ప్రీత్ బుమ్రా మూడు టెస్ట్‌ల్లోనే బరిలోకి దిగుతాడని టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. కొత్త సారథి శుభ్‌మన్ గిల్‌తో కలిసి గంభీర్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. 'ఐదు టెస్ట్‌ల్లో ఏ మూడు మ్యాచ్‌ల్లో బుమ్రా ఆడతాడో మేం ఇంకా నిర్ణయించలేదు. సిరీసలో వచ్చే ఫలితాలను బట్టి బుమ్రాతో చర్చించాక తుది నిర్ణయం తీసుకుంటాం. అయితే తాను అన్ని టెస్ట్‌లూ ఆడబోవడంలేదని బుమ్రాకు కూడా తెలిసి ఉండొచ్చు' అని గంభీర్ తెలిపాడు. 'బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడం కష్టం. అయితే జట్టులో నాణ్యమైన పేసర్లున్నారు. తమకు వచ్చిన అవకాశాలను యువ బౌలర్లు అందిపుచ్చుకోవాలి' అని గంభీర్ అన్నాడు.





# చాహల్ గురించి ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు ఆర్సీబీ వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ మహ్వష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది.. ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.' మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.





## బెంగళూరు తొక్కిసలాట ఘటన...

# కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు సన్మాన కార్యక్రమం సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.నైజ హోరాటగారర వేదిక తరఫున ఏఎం వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు చేశారు. ప్రముఖ క్రికెటర్ అయిన కోహ్లీపై చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, ఇప్పటికే ఈ ఘటనపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో కలిపి దీనిని కూడా విచారణకు పరిగణనలోకి తీసుకుంటామని వెంకటేశ్ కు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఈ తొక్కిసలాట ఘటనపై కర్ణాటక పోలీసులు ఇప్పటికే నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) పాలక కమిటీలు అవసరమైన అనుమతులు లేకుండానే విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో సెక్షన్ 105 (హత్యతో సమానం కాని నేరపూరిత నరహత్య), 115(2) (స్వచ్ఛందంగా గాయపరచడం), 118(1) (ప్రమాదకర ఆయుధాలు లేదా సాధనాలతో స్వచ్ఛందంగా గాయపరచడం లేదా తీవ్రంగా గాయపరచడం), 118(2) రెడ్‌విత్ సెక్షన్ 3(5) (ఉమ్మడి ఉద్దేశంతో పలువురు వ్యక్తులు చర్యకు పాల్పడినప్పుడు స్వచ్ఛందంగా తీవ్రంగా గాయపరచడం), 190 (చట్టవిరుద్ధంగా గుమికూడటం), 132 (ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడానికి నేరపూరిత బలప్రయోగం), 125(ఎ) (తప్పుడు అఫిడవిట్ దాఖలు చేయడం), 125(బి) (మానవ ప్రాణాలకు హాని కలిగించే నిర్లక్ష్యపూరిత చర్యలు) ఉన్నాయి.ఇదిలా ఉండగా, తొక్కిసలాట ఘటనకు సంబంధించి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు అదనపు కేసులు నమోదయ్యాయి. తొక్కిసలాటలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన రోలాండ్ గోమ్స్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ, కేఎస్‌సీఏ, డీఎన్ఏ సంస్థలపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 125(ఎ) కింద కేసు నమోదు చేశారు. "ఆర్‌సీబీ సోషల్ మీడియాలో పోస్ట్ చూడటంతో వేడుకను చూడటానికి నా స్నేహితులతో కలిసి వచ్చాను. ఓపెన్ బస్‌లో ఊరేగింపు ఉంటుందని ప్రకటించారు. గేట్ నంబర్ 17 వద్ద లోపలికి వెళుతుండగా భారీగా తోపులాట జరిగింది, దీంతో నా భుజం కీలు జారింది" అని గోమ్స్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# హెచ్‌సీఏ కమిటీలను కొనసాగించాలి



సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు నేతృత్వంలోని ఏక సభ్య సంఘం నియమించిన సెలక్షన్ కమిటీలు, లీగ్ మ్యాచ్‌ల పర్యవేక్షణకు హైకోర్టు నియమించిన జస్టిస్ నవీన్‌రావు నేతృత్వంలోని సూపర్‌వైజరీ కమిటీని కొనసాగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ను హైకోర్టు ఆదేశించింది. గత ఏడాది నుంచి హెచ్‌సీఏ ఏజీఎం నిర్వహించలేదని, ఏజీఎం లో నిర్ణయాలు తీసుకునే వరకు పాత సెలక్షన్ కమిటీలను కొనసాగించాలని జై హనుమాన్ క్రికెట్ క్లబ్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు హెచ్‌సీఏ పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసే వరకు ఈ కమిటీలు యథాతథంగా కొనసాగుతాయని మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది.

# ఘనంగా అక్కినేని అఖిల్ పెళ్లి.. వివాహ వేడుకలో సినీ తారల సందడి

టాలీవుడ్ యువ కథానాయకుడు అక్కినేని అఖిల్ ఒక ఇంటివాడయ్యారు. తన ప్రియురాలు జైనాబ్ రవ్జీతో కలిసి ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వైభవంగా జరిగిన వేడుకలో ఏడడుగులు నడిచారు. గతేడాది నవంబర్ లో వీరి నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న వివాహాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ వివాహ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన పలువురు దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ దంపతులు, దగ్గుబాటి ఫ్యామిలీ ఈ కార్యక్రమానికి విచ్చేసి, వేడుకకు మరింత శోభను చేకూర్చారు. అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున అక్కినేని, తల్లి అమల





వ్యక్తిగతంగా పలువురు ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానించారు. తెలుగు రాష్ట్రాల సీఎంలను కూడా నాగార్జున దంపతులు స్వయంగా కలిసి ఆహ్వానించడం గమనార్హం. దీనివల్ల ఈ వివాహానికి సినిమా రంగంలోనే కాకుండా, సామాజికంగా కూడా ఎంతటి ప్రాధాన్యత ఉందో స్పష్టమవుతోంది. వధువు జైనాబ్ రవ్జీ ప్రతిభావంతురాలైన ఆర్టిస్ట్, పర్ఫ్యూమర్. ఆమె సృష్టించే ఎక్స్‌ప్రెసివ్ అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్‌వర్క్‌కు మంచి పేరుంది. అలాగే, "ఒన్స్ అపాన్ ది స్కిన్" అనే పేరుతో ఆమె నడుపుతున్న ఫ్రాగ్రెన్స్ బ్లాగ్ కూడా ఎంతో ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లో జన్మించిన జైనాబ్, ప్రస్తుతం ముంబైలో నివసిస్తున్నారు. ఆమె ఒక ప్రముఖ వ్యాపారవేత్తల కుటుంబానికి చెందినవారు. అంతేకాకుండా ఎం.ఎఫ్. హుస్సేన్ దర్శకత్వం వహించిన "మీనాక్షి: ఏ టేల్ ఆఫ్ త్రీ సిటీస్" చిత్రంలో కూడా జైనాబ్ చిన్న పాత్రలో నటించారు.

ఇక, అక్కినేని అభిమానులు ఎంతోకాలంగా ఈ పెళ్లి వేడుక వివరాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా వీరి నిశ్చితార్థం ప్రైవేట్‌గా జరగడం, అంతకుముందు 2017లో అఖిల్ ఫ్యాషన్ డిజైనర్ శ్రియా భూపాల్‌తో నిశ్చితార్థం జరిగి, తర్వాత ఇరు కుటుంబాల అంగీకారంతో రద్దు



కావడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ పెళ్లిపై మరింత ఆసక్తి నెలకొంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ వేడుక అనంతరం, ఈ నెలాఖరులో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మరో భారీ వేడుకను నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వివాహానికి దేశవ్యాప్తంగా మీడియాలో విస్తృత ప్రచారం లభించింది. పలువురు శ్రేయోభిలాషులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందిస్తున్నారు.



## నమ్రత మేడం సర్ మేడం అంతే..!

ఈ జనరేషన్ ప్రేక్షకులకు నమ్రత శిరోద్కర్ కేవలం మహేష్ బాబు భార్యగా మాత్రమే తెలుసు. కానీ రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్తే ఆమె స్థాయి ఏంటో అందరికీ అర్థం అవుతుంది. 1993లో ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకుంది. హిందీలో ఎన్నో సినిమాల్లో నటించి సూపర్ హిట్స్‌ను సైతం అందుకుంది. తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో పాటు పలు సినిమాల్లో నటించింది. మహేష్ బాబుతో ప్రేమలో పడ్డ నమ్రత శిరోద్కర్ ఆయన్ను పెళ్లి చేసుకున్న తర్వాత ఇండస్ట్రీకి దూరం అయింది. ఆమె ఫ్యామిలీ వ్యవహారాలు చూసుకుంటే ఈ జనరేషన్‌కి కేవలం మహేష్ బాబు భార్యగా మాత్రమే గుర్తు ఉండి పోయేలా ఆమె లో ప్రొఫైల్‌ను మెయింటెన్ చేస్తూ వస్తుంది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నమ్రత తన హద్దులు దాటకుండా, పరిధిలో ఉంటూ అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. చాలా మంది పెళ్లి అయిన హీరోయిన్స్ అందాల ఆరబోత చేస్తూ ఇప్పటికీ వార్తల్లో ఉన్నారు. వారి ఫామ్ కోల్పోయినా కూడా స్కిన్ షో చేయడం ద్వారా వార్తల్లో నిలవాలని ప్రయత్నాలు చేస్తున్న వారు కొందరు ఉన్నారు. కానీ నమ్రత మాత్రం ఎప్పుడూ చాలా హుందగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. ఆమె తన గౌరవ, మర్యాదలు కాపాడుకోవడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. నమ్రత భార్య కావడం అనేది మహేష్ బాబు అదృష్టం అంటూ చాలా మంది అభిమానులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నమ్రత ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేసింది. విభిన్నమైన డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించిన నమ్రత అంతే స్టైలిష్ ఆభరణాలు ధరించడం ద్వారా చాలా ఆకర్షణీయంగా కనిపించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ నమ్రత సొంతం అంటూ ఉంటారు. ఆమె వయసు పెరిగినా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని, మిస్ ఇండియా సమయంలో ఎంత అందంగా ఉందో అంతే అందంగా కనిపిస్తుందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.



## పవన్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.. 'హరిహర వీరమల్లు' వాయిదా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు బిగ్ షాక్.. మరో వారం రోజుల్లో విడుదల కానున్న 'హరిహర వీరమల్లు' వాయిదా పడింది. శుక్రవారం ఈ మూవీని వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ముందుగా ఈ సినిమా జూన్ 12న విడుదల కావాల్సి ఉంది. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్ కూడా ఓపెన్ చేశారు. అయితే, అకస్మాత్తుగా ఈ సినిమాను మరోసారి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించిన నిర్మాణ సంస్థ.. అభిమానులకు షాకిచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు ఇంకా పూర్తి కాలేదని అందుకే మూవీని వాయిదా వేస్తున్నామని.. త్వరలో ట్రైలర్ తోపాటు కొత్త రిలీజ్ డేట్ ను తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు.



## 'ఆర్‌టి76'షురూ

మాస్ మహారాజా రవితేజ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ల మాస్టర్, దర్శకుడు కిషోర్ తిరుమలతో కలిసి 'ఆర్‌టి76' ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాక ర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం గురువారం ముహూర్తపు వేడుకతో ఘనంగా ప్రారంభమైంది. దర్శకుడు కిషోర్ తి రుమల, రవితేజ సిగ్నేచర్ స్టయిల్, కామెడీతో కూడిన పూర్తి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ని రాశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ కథలో రవితేజ తనదైన ఎనర్జీతో అలరించనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ స్టైలిష్ అవతార్‌లో, డిజైనర్ సూట్ ధరించి కనిపిస్తున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ సీటులో హాయిగా కూర్చున్న అత ను, ముందు సీటుపై ఒక కాలు క్యాజువల్‌గా ఆనించి, ఒక చేతిలో వైన్ బాటిల్, మరో చేతిలో పుస్తకంతో కనిపించడం అదిరిపోయింది. ఇది ఇప్పటివరకు రవితేజ మోస్ట్ స్టైలిష్ లుక్‌ను సూచిస్తుంది. అతను పట్టుకున్న పు స్తకంలో 'సీ ఇట్ అండ్ సే ఇట్' స్పానిష్‌లో ఉంది, ఇది అతని పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. బ్లాక్‌బస్టర్ ధమా కా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించిన తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి రవితేజతో మళ్ళీ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ 16 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్ కానుంది.





## కొత్త పాటతో 'లక్ష్మీనరసింహా' రీ రిలీజ్

%గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ 'లక్ష్మీ నరసింహా' మ రోసారి థియేటర్స్‌లో అలరించడానికి వస్తోంది. జ యంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత బె ల్లంకొండ సురేష్ నిర్మించిన ఈ చిత్రం 2004లో వి డుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రాన్ని 4కె వర్షన్‌లో జూన్ 8న థియేటర్స్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రీ రిలీజ్ చేస్తున్నారు. రీ రిలీజ్ వర్షన్‌లో కొ త్త పాట జత చేశారు. 'మందేసినోడు' అంటూ సాగే పాటని భీమ్స్ సిసిరోలియో అన్ స్టాపబుల్ వైబ్ తో కంపోజ్ చేశారు. స్వరాగ్ కీర్తన్ హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ కి ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ మాస్ ని కట్టిపడేసే లిరిక్స్ అందించారు. రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో ఈ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ప్రెస్ మీట్‌లో ని ర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ "21 ఏళ్ల త ర్వాత 'లక్ష్మీ నరసింహా' సినిమాని రీ రిలీజ్ చేస్తున్నానంటే నందమూరి అభిమానులకు ఏదో ఒక స్పెషల్, సర్‌ప్రైజ్ ఇవ్వాలి. ఎలాంటి సర్‌ప్రైజ్ అని ఆలోచన వచ్చినప్పుడు.. ఈ సినిమా కోసం ఒక సాంగ్ చేశాం. ఒక సాంగ్ ని షూట్ చేశాం గాని సినిమాలో లేదు. ఆ సాంగ్ ని ఎలాగైనా రీ రిలీజ్ లో యాడ్ చేయాలి అని ఆలోచన వచ్చింది. ప్రసాద్ ల్యాబ్స్‌లో నెగిటివ్ దొరికింది. కానీ సౌండ్ లేదు, కేవలం పిక్చర్ ఉంది. చంద్రబోస్, భీమ్స్ కలిసి ఈ పాటను అద్భుతంగా చేశారు. నందమూరి అభిమానులు ఈ సినిమాని మ ళ్లీ మళ్లీ చూసి పెద్ద హిట్ చేయాలని కోరుతున్నాను"అని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నటుడు చాకో తండ్రి మృతి



రోడ్డు ప్రమాదంలో నటుడు షైన్ టామ్ చాకో తండ్రి మృతి చెందాడు. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్రం పాలకోట్టాయ్ ప్రాంతంలో జరిగింది. దీంతో షైన్ టామ్ ఇంట్లో విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% నటుడు షైన్ టామ్ చాకో తన తండ్రి, తల్లి, సోదరుడు, కారు డ్రైవర్‌తో కలిసి కారులో వెళ్తున్నాడు. తమిళనాడు సరిహద్దులోని ధర్మపురి శివారులో జాతీయ రహదారిపై లారీ, కారు ఢీకొనడంతో టామ్ తండ్రి సిపి చాకో ఘటనా స్థలంలోనే చనిపోయారు. ఈ ప్రమాదంలో నలుగురు గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## 'అందాల రాక్షసి' మళ్లీ వచ్చేస్తోంది




ప్రేక్షకుల మనసుల్ని గెలిచిన కల్ట్ క్లాసిక్ హిట్ 'అందాల రాక్షసి' మరోసారి అలరించడానికి సిద్ధమైంది. ఈ ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ జూన్ 13న రీ రిలీజ్ కాబోతోంది. నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. వారాహి చలనచిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి, ఎస్.ఎస్. రాజమౌళి నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 10, 2012 న విడుదలై ఘన విజయాన్ని సాధించింది. భిన్నమైన ప్రేమ కథ, లోతైన భావోద్వేగాలతో ప్రేక్షకుల మనసులో నిలిచిపోయేలా ఈ సినిమా అద్భుతంగా తెరకెక్కించారు దర్శకుడు హను రాఘవపూడి. రధన్ మ్యూజిక్ ఎవర్ గ్రీన్ గా నిలిచింది. ఇందులో పాటలన్నీ సూపర్ హిట్‌గా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడు ఈ మ్యాజిక్ మళ్లీ బిగ్ స్క్రీన్ పై ఎక్స్‌పీరియన్స్ చేయడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.